ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.15.02.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని న్యూఢిల్లీ చేరుకున్నారు.
2. భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ప్రజాస్వామ్యమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.
3. ప్రపంచంలోనే 50 కోట్లకు పైగా ప్రజలు పవిత్ర స్నానాలు చేసిన తొలి కార్యక్రమంగా ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా చరిత్ర సృష్టించింది.
4. వడోదరలోని కోటంబి స్టేడియంలో నిన్న జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (WPL) 2025 ప్రారంభ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఓడించింది.

---------------------------

**NT.PM US VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని న్యూఢిల్లీ చేరుకున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి చేపట్టిన మొదటి అమెరికా పర్యటన ఇది. కాగా ఈ పర్యటన సందర్భంగా నరేంద్ర మోదీ

వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. వైట్ హౌస్‌లో జరిగిన ద్వైపాక్షిక చర్చలు నిన్న దాదాపు నాలుగు గంటల పాటు కొనసాగాయి. ఈ సమావేశంలో వ్యూహాత్మక భద్రతా సహకారం, రక్షణ, వాణిజ్యం, ఆర్థిక, సాంకేతికత, ఇంధన భద్రత, ప్రజల మధ్య సంబంధాలు, అలాగే ఆందోళనకరమైన ప్రాంతీయ, భౌగోళిక సమస్యల పై చర్చలు జరిగాయి.  ఇరువురు నాయకులు సంయుక్తంగా 21వ శతాబ్దానికి US-ఇండియా COMPACT అనే భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఈ COMPACT సైనిక భాగస్వామ్యం, వేగవంతమైన వాణిజ్యం, సాంకేతికతలో అవకాశాలను పెంపొందించుకోవడానికి దోహదపడుతుంది. ఇరు దేశాల మధ్య 2030 నాటికి మొత్తం 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యాన్ని చేరుకోవడానికి వాణిజ్యం, పెట్టుబడుల రంగంలో మిషన్ 500 ను ప్రారంభించారు.

**NSD**

**-----------------------**

**REV. PRESIDENT-KARNATAKA VISIT**

దేశ మహిళా శక్తి తమ ఆకాంక్షలకు, లక్ష్య సాధనకు, సేవలందించడానికి అనుగుణంగా ఎదుగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలు పెద్ద కలలు కనాలని, తమ కలలను నెరవేర్చుకోవడానికి ధైర్యం, బలం సామర్థ్యాన్ని పెంచుకోవాలని రాష్ట్రపతి కోరారు. బెంగళూరులో నిన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్ నిర్వహించిన 10వ అంతర్జాతీయ మహిళా సదస్సులో ప్రతినిధులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. మహిళలు నిర్భయంగా ఉండాలని, ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అడ్డంకులను అధిగమించాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.  కరుణ, ప్రేమ, ఐక్యత వంటి మానవ

విలువలను ప్రోత్సహించడానికి ప్రతి ప్రతి మనిషి చైతన్యంతో అదనపు కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ముర్ము కోరారు. మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ప్రతి స్త్రీ అర్థవంతమైన జీవితాన్ని గడపడానికి, కుటుంబానికి, సమాజానికి, ప్రపంచానికి దోహదపడటానికి మానసిక ఆరోగ్యం చాలా మౌలికమని భావించాలని రాష్ట్రపతి సూచించారు.

**NSD**

**-----------------------**

**VICE PRESIDENT-BHOPAL**

భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనదని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛ ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ పర్యటనలో భాగంగా నిన్న ఉపరాష్ట్రపతి, భోపాల్‌లోని నేషనల్ జ్యుడీషియల్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏక్ పేడ్ మా కే నామ్ అనే ప్రచార కార్యక్రమం కింద ఉపరాష్ట్రపతి ఒక మొక్కను కూడా నాటారు.

**NSD**

**-----------------------**

**VP CONVOCATION-JAMMU**

కాగా ఉప రాష్ట్రపతి ఈరోజు జమ్మూలో ఒకరోజు పర్యటన చేపడతారు. ఈ పర్యటనలో భాగంగా జగదీప్ ధన్కడ్ కాట్రాలోని శ్రీ మాతా వైష్ణో దేవి విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. రియాసి జిల్లాలోని త్రికుట కొండలపై ఉన్న మాతా వైష్ణో దేవి ఆలయం, భైరోంజీ ఆలయంలో కూడా ఉపరాష్ట్రపతి పూజలు చేస్తారని ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి

తెలియజేస్తున్నారు.

**NSD**

**----------------------**

**JAISHANKAR-MUNICH**

జర్మనీలోని మ్యూనిచ్ లో భద్రతా సమావేశం సందర్భంగా నిన్న జరిగిన ప్యానెల్ చర్చలో విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ప్రజాస్వామ్యం ముందుకు సాగుతోందని అన్నారు. మన దేశంలో ఎన్నికలు నిర్వహించే పద్దతి గురించి చెబుతూ... ఢిల్లీలో ఇటీవల జరిగిన ఎన్నికలు, గత సంవత్సరం జరిగిన పార్లమెంటరీ ఎన్నికల గురించి వివరించారు. భారత ఎన్నికలలో, అర్హత కలిగిన ఓటర్లలో దాదాపు మూడింట రెండు వంతుల మంది ఓటు వేస్తారని ఆయన అన్నారు. జాతీయ ఎన్నికలలో, దాదాపు 900 మిలియన్ల మంది ఓటర్లు ఉండగా, దాదాపు 700 మిలియన్ల మంది ఓటు వేశారని, ఓట్లు ఒకే రోజులో లెక్కించబడతాయని జైశంకర్ వివరించారు.

**NSD**

**----------------------**

**PUNJAB FARMERS-MEETING**

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నేతృత్వంలోని కేంద్ర బృందంతో ఐక్య కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాల సమావేశం నిన్న చండీగఢ్‌లో జరిగింది. రైతు నాయకులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్, సర్వాన్ సింగ్ పాంధర్ తో సహా 28 మంది రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెపిఎస్ సిన్హా, పంజాబ్ వ్యవసాయ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుడియన్, పంజాబ్ క్యాబినెట్ మంత్రి లాల్ చంద్ కటారుచక్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

NSD

-----------------------

## MAHAKUMBH-RECORD GATHERING

ప్రపంచంలోనే 50 కోట్లకు పైగా ప్రజలు పవిత్ర స్నానాలు చేసిన తొలి కార్యక్రమంగా ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా చరిత్ర సృష్టించింది. త్రివేణి సంగమంలో ఇప్పటివరకు 50 కోట్ల 4 లక్షలకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలలోని జనాభా కంటే మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది.

NSD

-----------------------

## MAHAKUMBH - CLEANLINESS DRIVE

ప్రయాగ్ రాజ్ లో మహాకుంభ మేళా సందర్భంగా గంగా నది ప్రక్షాళనపై అవగాహన పెంచడానికి, ఇప్పటివరకు జరిగిన నదుల ప్రక్షాళనలో అతిపెద్ద ప్రచార కార్యక్రమంగా ప్రపంచ రికార్డును సృష్టించడానికి 300 మందికి పైగా పారిశుధ్య కార్మికులు నిన్న భారీ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మహాకుంభ్‌లోని సెక్టార్ 4లోని రామ్ ఘాట్, సెక్టార్ 7లోని భరద్వాజ్ ఘాట్, సెక్టార్ 9లోని గంగేశ్వర్ ఘాట్‌లలో ఒకేసారి నదిని శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం వీడియోను వీక్షించి ధృవీకరించిన తర్వాత, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ రికార్డు ప్రకటిస్తుందని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు.

NSD

-----------------------

## REV. EVE. NATIONAL GAMES-AMIT SHAH

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో 38వ జాతీయ క్రీడలు నిన్న సాంస్కృతిక ప్రదర్శనలతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించినందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని అభినందించారు. గ్రీన్ గేమ్స్"గా పర్యావరణ అనుకూల క్రీడలను నిర్వహించడం ద్వారా ఉత్తరాఖండ్ మొత్తం దేశానికి ఒక ఉదాహరణగా నిలిచిందని ప్రశంసించారు. భారత క్రీడలకు బలమైన ప్రోత్సాహం అందించడానికి 2014లో 800 కోట్ల రూపాయలు ఉన్న క్రీడా బడ్జెట్ ను ఇప్పుడు 3,800 కోట్ల రూపాయలకు పెంచినట్లు చెప్పారు. 39వ జాతీయ క్రీడలు మేఘాలయలో జరుగుతాయని హోంమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని తన సరిహద్దులకు మించి విస్తరించాలని మేఘాలయ ప్రభుత్వం నిర్ణయించి, ఆరు ఈశాన్య రాష్ట్రాలను ఈ క్రీడల్లో భాగస్వామ్యం చేయనున్నారని, చెప్పారు. ఇందు వల్ల ఆ ప్రాంతం అంతటా క్రీడలను ప్రోత్సహించవచ్చని అమిత్ షా అన్నారు. కాగా జాతీయ క్రీడలు ముగిశాయని భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.టి. ఉష అధికారికంగా ప్రకటించారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా జాతీయ క్రీడల జెండాను మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మాకు అందజేశారు.

**NSD**

**----------------------**

**NT. WPL**

నిన్న వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (WPL) 2025 ప్రారంభ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఓడించింది. 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాయల్ ఛాలెంజర్స్

బెంగళూరు 6 వికెట్లు, 9 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జెయింట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. రిచా ఘోష్ 27 బంతుల్లో 64 పరుగులు, ఎల్లీస్ పెర్రీ 34 బంతుల్లో 57 పరుగులు చేయడంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, గుజరాత్ భారీ స్కోరును ఛేదించింది. మహిళల ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్‌లో, వడోదర, బెంగళూరు, లక్నో, ముంబై నగరాల్లో ఐదు జట్లు పోటీపడుతున్నాయి. ఈ టోర్నమెంట్ వచ్చే నెల 15 వరకు కొనసాగుతుంది, ఫైనల్ మ్యాచ్ ముంబైలోని బ్రబోర్న్ స్టేడియంలో జరగనుంది.

**NSD**

**----------------------**

**ISRAEL-PALESTINE HOSTAGE**

గాజా స్ట్రిప్‌లో పాలస్తీనా సాయుధ గ్రూపు హమాస్ చెర నుండి విడుదల కానున్న ముగ్గురు బందీల పేర్లను ఇజ్రాయెల్ ప్రకటించింది. గత నెలలో అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం ఆరవసారి ఇజ్రాయెల్ బందీలు విడుదలవుతున్నారు. పాలస్తీనా ఖైదీలను వారి దేశానికి అప్పగించేందుకు బదులుగా ఈ మార్పిడి జరుగుతుంది. ముగ్గురు ఇజ్రాయెల్ బందీలకు బదులుగా 369 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేస్తుందని హమాస్ ఉగ్రవాద సంస్థ ఖైదీల మీడియా కార్యాలయం తెలిపింది.

**NSD**

**----------------------**

**S N DAS NP I 14.02.2025**

**NT.PM US VISIT**

**Prime Minister Narendra Modi has reached New Delhi after successfully concluding a substantive and productive visit to the US at the invitation of President Donald Trump.** This was the Prime Minister's first visit to the US after the inauguration of President Donald Trump for a second term.

During the visit, Prime Minister Modi held bilateral discussions with President Trump in Washington. The bilateral discussions at the White House began late last night and went on for nearly four hours. These comprised discussions in a restricted format, and an extended discussion over dinner with larger delegations. The discussions covered the entire gamut of the relationship, ranging from strategic and security cooperation, defense, trade and economic engagement, technology, energy security, and people-to-people linkages, as well as regional and global issues of concern.

The two leaders jointly launched the US-India COMPACT for the 21st century. This COMPACT stands for Catalyzing Opportunities in Military Partnership, Accelerated Commerce, and Technology. In the area of trade and investment, the leaders launched Mission 500, aiming to more than double the total two-way trade to 500 billion dollars by 2030.

Prime Minister Modi and President Trump also announced plans to negotiate the first tranche of a mutually beneficial multi-sector bilateral trade agreement by the fall of 2025 toward advancing this process.

Defense remains a very important area of cooperation in the strategic partnership between the two countries. The leaders announced plans to finalize a new 10-year framework for the US-India major defense partnership in the 21st century. This is a framework that will run from 2025 to 2035 and is expected to be finalized later this year. They also agreed to move forward on ongoing defense procurement negotiations for a number of platforms, including land and air systems, as well as co-production agreements.

Our correspondent reports that during the first leg of his two-nation tour, Mr. Modi visited France from 10th to 12th February. During the visit, he co-chaired the AI Action Summit, along with French President Emmanuel Macron. They also jointly inaugurated the newest Consulate General of India in Marseille.**<><>SUPARNA/2255 HRS**

**GAURAV::RZ EP-I 14-02-2025**

**PUNJAB FARMERS-MEETING**

A meeting of the United Kisan Morcha (non-political) and Kisan Mazdoor Morcha with the central team led by Union Minister Pralhad Joshi is underway in Chandigarh. Twenty-eight farmers, including farmer leaders Jagjit Singh Dallewal and Sarwan Singh Pandher, are participating in the meeting. Chief Secretary KPS Sinha, Punjab Agriculture Minister Gurmeet Singh Khudian, and Punjab Cabinet Minister Lal Chand Kataruchak are also attending the meeting.

**<><><><>**

**ASHWANI KUMAR SHARMA/ CHANDIGARH/ MAIL/ 1923 HRS.**

**GAURAV::RZ EP-I 14-02-2025**

**MAHAKUMBH-RECORD GATHERING**

The Mahakumbh in Prayagraj has created history by becoming the first event in the world where more than 50 crore people are direct participants. Over 50 crore 4 lakh devotees have taken a holy dip at the Triveni Sangam so far, with 90 lakh devotees taking the holy dip today till 6 pm. The Uttar Pradesh government said that this participation marks the largest congregation in human history for any religious, cultural, or social event. The UP government noted that nations like the United States of America, Russia, Indonesia, Brazil, Pakistan, and Bangladesh all have smaller populations than those who have immersed themselves in the sacred waters at the Mahakumbh.

**<><><><>**

**ADARSH, ABHISHEK/ PRAYAGRAJ/ MAIL/ 1952 HRS.**

**GAURAV::RZ EP-II 14-02-2025**

**REV. EVE. NATIONAL GAMES-AMIT SHAH**

The 38th National Games concluded today in Haldwani, Uttarakhand, with a grand closing ceremony that featured spectacular cultural

performances, making the event truly memorable. Union Home Minister Amit Shah, the chief guest of the ceremony, congratulated the Uttarakhand government for successfully hosting the games and praised them as the "Green Games." He highlighted that Uttarakhand has set an example for the entire country by organizing eco-friendly games.

**S/B-AMIT SHAH**

The Home Minister emphasized the success of initiatives like 'Khelo India' and 'Fit India, stating that these programs have strengthened the sports culture in India. He encouraged young athletes, stressing that determination and consistent effort are the keys to success. On this occasion, Mr Shah reaffirmed India's commitment to hosting the 2036 Olympic Games, stating that the country is fully prepared for it. He also highlighted the significant increase in the sports budget, which has risen from 800 crores rupees in 2014 to 3,800 crores rupees now, providing a strong boost to Indian sports. The Home Minister announced that the 39th National Games will be held in Meghalaya. He further added that the Meghalaya government has decided to expand the event beyond its borders, involving six northeastern states, which will help in promoting sports across the region.

**S/B-AMIT SHAH**

Union Sports Minister Mansukh Mandaviya praised the successful hosting of the event, stating that Uttarakhand has now established itself as a "land of sports." He emphasized that these National Games are a crucial step toward India's bid to host the 2036 Olympics. Uttarakhand Chief Minister Pushkar Singh Dhami highlighted the state government's commitment to strengthening sports infrastructure for the games. He mentioned that permanent sports facilities have been developed, which will benefit athletes in the long run. He also noted that Uttarakhand introduced high-altitude water sports in these National Games, further promoting adventure sports. Indian Olympic Association President P.T. Usha officially announced the conclusion of the National Games. Following this, Union Home Minister Amit Shah handed over the National Games flag to Meghalaya Chief Minister Conrad Sangma.**SAKSHI SINGH/ DEHRADUN/ MAIL/ 1931 HRS.**

**GAURAV::RZ EP-I 14-02-2025**

**MAHAKUMBH - CLEANLINESS DRIVE**

Over 300 sanitation workers today undertook a massive cleanliness drive to create a world record for being the largest-ever synchronized river-cleaning campaign and raise awareness for cleaning the River Ganga. The cleanliness drive was executed on three different ghats simultaneously, namely the Ram Ghat in Sector 4, the Bhardwaj Ghat in Sector 7, and the Gangeshwar Ghat in Sector 9 of the Mahakumbh. Our correspondent reports that after viewing and verifying the videography of the event, the record will be announced by the Guinness Book of World Records.

**V/C-ADARSH / ABHISHEK**

***This remarkable feat was organized under the guidelines of the Mela Authority, adhering to all required procedures for official recognition. According to the Officer on Special Duty, Akanksha Rana, this campaign has raised awareness about maintaining the river's cleanliness and ghats, apart from achieving a world record. She added that it also aims to showcase Mahakumbh's unwavering commitment to the conservation of sacred rivers.***

**S/B - AKANKSHA RANA**

***Professors from the city-based Motilal Nehru National Institute of Technology, and environmentalists were present as eyewitnesses, while the entire process was videographed. Representatives from the Guinness Book of World Records will now verify the process. Upon certification, it will mark the largest-ever synchronized river-cleaning campaign.***

***The Mela Authority will attempt another world record tomorrow by organizing the largest synchronized sweeping drive, involving 15 thousand participants in a coordinated cleaning effort. The initiative aims to highlight the core values of Mahakumbh of environmental conservation and collective responsibility to preserve the sanctity of key sites. ADARSH FOR AKASHVANI NEWS, PRAYAGRAJ.***

**<><><><>**

**ADARSH, ABHISHEK/ PRAYAGRAJ/ MAIL/ 2010 HRS.**

**GAURAV::RZ EP-I 14-02-2025**

**VICE PRESIDENT-BHOPAL**

Vice President Jagdeep Dhankhar has said that India's democracy is

the oldest democracy in the world. He mentioned that freedom of expression is important in a democracy. The Vice President is on a visit to Madhya Pradesh today. Mr. Dhankhar participated in a program organized at the National Judicial Academy in Bhopal. The Vice President also planted a sapling under the Ek Ped Maa Ke Naam campaign.

**PRASHANT SHARMA/ BHOPAL/ MAIL/ 2021 HRS.**

**GAURAV::RZ** **EP-I**
**14-02-2025**

**REV. PRESIDENT-KARNATAKA VISIT**

**President Droupadi Murmu has said, country's women power is rising to aspire, achieve and contribute. The President urged the women to dream big and gather the courage, strength, and potential to achieve their dreams. The President was addressing the delegates of the 10th International Women’s Conference hosted by the Art of Living International Center in Bengaluru. President Murmu emphasized** that women must be fearless, set ambitious goals, break barriers, and challenge stereotypes. President Murmu stated that every human being needs to put in extra effort consciously to promote human values such as compassion, love, and unity. The President pointed out that women have a special ability to lead through compassion. Emphasizing the importance of mental health, the President said that mental wellness is fundamental to the ability of any woman to lead a meaningful life and contribute to the family, society, and the world. President Murmu further added that sometimes the cultural norms of a society make it difficult for women to speak openly about their emotional well-being. <<<>>>

**CB/PTI/SUDHINDRA/ 2025 HRS**

**S N DAS** **NP-II**
**14.02.2025**
**NT. WPL**

In Cricket, Royal Challengers Bengaluru defeated Gujarat Giants in the opening match of Women's Premier League (WPL) 2025 at Kotambi Stadium in Vadodara today. Chasing 202 for victory, Royal Challengers Bengaluru reached the target with 6 wickets in hand and 9 balls to spare.

Earlier, put into bat, Gujarat Giants scored 201 for 5 in the stipulated 20 overs. Unbeaten Richa Ghosh's brilliant 64 off 27 and Ellyse Perry's dazzling 57 off 34 helped Royal Challengers Bengaluru to chase the mammoth total posted by Gujarat. Skipper Ashleigh Gardner scored 79 runs off 37 while Beth Mooney contributed 56 off 42 for Gujarat Giants. Richa Ghosh was adjudged player of the match.

In the third season of the WPL, five teams are competing across four Indian cities: Vadodara, Bengaluru, Lucknow, and Mumbai. The five teams are Royal Challengers Bengaluru, Gujarat Giants, Delhi Capitals, UP Warriorz, and Mumbai Indians. The tournament will run until 15th of next month, with the final scheduled at Brabourne Stadium in Mumbai.

**<><> CB/TV/NET/0120 HRS**

**SWATI MP-II 15.02.2025**

**ISRAEL-PALESTINE HOSTAGE**

Israel has announced the names of the three hostages set to be released from the captivity of Palestinian armed group Hamas in the Gaza Strip today. It will be the sixth exchange of hostages and Palestinian prisoners under the ceasefire deal that came into effect last month. The list was delivered to Israel through Qatari and Egyptian mediators. Prisoner Media Office of Hamas said that release of 369 Palestinian prisoners by Israel is expected in exchange of the three hostages. These prisoners include 36 serving life sentences and 333 hailing from Gaza. <><><>

**CB/SN DAS/IANS/0501 HRS**

**SWATI MP-II 15.02.2025**

**JAISHANKAR-MUNICH**

External Affairs Minister S Jaishankar has expressed optimism over the direction of India's democracy. He stressed that India's democracy has delivered. Dr Jaishankar was speaking while participating in a panel discussion yesterday on the topic 'Live to Vote Another Day: Fortifying Democratic Resilience' at the Munich Security Conference in Germany. He spoke how the elections are conducted in India and mentioned about recent elections in Delhi and parliamentary elections held last year.

Norway's Prime Minister Jonas Gahr Store, US Senator Elissa Slotkin

and Warsaw Mayor Rafal Trzaskowsk were also present at the panel discussion.

The External Affairs Minister said, he differs in the view that democracy is in trouble globally and highlighted India’s democracy. He said, India witnessed national election last year. He added that in Indian elections, roughly two-thirds of the eligible voters vote. At the national elections, the electorate of about 900 million, about 700 million voted and votes are counted in a single day. He said, nobody disputes the result after it is announced adding that from the time India has started voting in the modern era, 20 per cent of people more vote today than they did decades ago.

Dr Jaishankar noted that there are parts where democracy is working well and there could be parts where it is not. However, he underscored that it is should not considered a universal phenomenon. He said, India chose a democratic model after independence as the nation had fundamentally a consultative pluralistic society. He noted that there was a time when the West treated democracy as a Western characteristic. He said that many nations of the Global South are likely to say that India’s experience is more transposable to their societies than to those of others. The Minister noted that India has stayed true to the democratic model despite the challenges it has faced. He called it important that the West embraces the successful models outside the West if it wants democracy to prevail.

**NET/0529**

**SWATI:: AARTI MP-I 15.02.2025**

**VP CONVOCATION-JAMMU**

Vice President Jagdeep Dhankhar will be on a day-long visit to Jammu today. During the visit, Vice President will preside as Chief Guest at the 10th Convocation of Shri Mata Vaishno Devi University (SMVDU) in Katra. Akashvani Jammu Correspondent reports that the Vice President will also offer prayers at the Mata Vaishno Devi Temple and Bhaironji temple atop Trikuta Hills in Reasi district. <><><>

**N. GULSHAN RAINA,JAMMU , MAIL, 0646 HRS**